aruhi
aruhi group
BBTV
BBTV TELUGU

నమస్తే మహాప్రభ

www.mahaaprabha.com

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శుక్రవారం 16-10-2026 సంపుటి: 01 సంచిక: 205 పేజీలు: 08 వెల: ₹5/-

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA. తెలంగాణ NAMASTEY MAHAAPRABHA TGTEL/26/A0738 mahaaprabha.com Email : info@mahaaprabha.com

ఉగ్రదాడులకు ఇక ఉక్కుపాదమే!

- పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ గట్టి హెచ్చరిక
- దాడులు జరిగితే దీటుగా బదులిస్తాం
- ఉగ్రవాదంపై మారిన భారత్ వ్యూహం
- శాంతిని బలహీనతగా భావించొద్దు
- ఆపరేషన్ సిందూర్‌తో సత్తా చాటిన భారత్
- ఉగ్రవాద మూలాలే లక్ష్యంగా చర్యలు
- దేశ భద్రతకు సైనిక సంసిద్ధత కీలకం
- డిజిటల్ యుగంలో కొత్త ముప్పులపై అప్రమత్తం


03

పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది!

- కార్యకర్తలకు రాహుల్ గాంధీ భరోసా
- భయపడొద్దు.. అండగా ఉంటా
- కేంద్రానికి వ్యతిరేకంగా యువత
- బీజేపీలో చేరిన నేతలపై వ్యంగ్యాస్త్రాలు
- ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ శ్రేణులతో టీ పార్టీ
- నిరసనల అనంతరం కార్యకర్తలతో రాహుల్ భేటీ

03





సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

- ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణలను ఖండించిన మంత్రి శ్రీధర్‌బాబు
- సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు ఆందోళన చెందొద్దని భరోసా
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సంస్థకు భారీగా బకాయిలు
- కేసీఆర్ కుటుంబం సింగరేణిని సొంత సంస్థలా మార్చుకుందని విమర్శ
- సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే అసత్య ప్రచారమని ఆరోపణ
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తాం
- సింగరేణి ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 15 (మహా ప్రభ)

సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సింగరేణిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. సంస్థ భవిష్యత్తుపై కార్మికులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై శ్రీధర్‌బాబు తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. ఆ ప్రభుత్వ హయాంలో కార్మికులు -మిగతా 3 లో


03

భారత్‌కు నేపాల్ ప్రధాని

- ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలి విదేశీ పర్యటన
- మూడు రోజుల పర్యటనకు సిద్ధమవుతున్న నేపాల్ ప్రధాని
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు
- భారత సీనియర్ మంత్రులతోనూ సమావేశాలు
- మౌలిక వసతులు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చ
- సరిహద్దు సమస్యలపైనా చర్చించే అవకాశం
- వరదల సమయంలో భారత్ అందించిన సాయానికి కృతజ్ఞతలు
- ఇరు దేశాల సంబంధాల బలోపేతంపై దృష్టి

మతం మారితే రిజర్వేషన్లు కట్


03

యాసంగిలో వరి వద్దు!

ఎల్‌నినో ప్రభావం కోవిడ్ తరహా సంక్షోభం: సీఎం రేవంత్‌రెడ్డి

- రాష్ట్రంలో తీవ్ర నీటి, విద్యుత్ కొరత తప్పేలా లేదు
- రిజర్వాయర్లలో గతేడాది 400 టీఎంసీలు.. ఇప్పుడు 209 టీఎంసీలే
- అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిద్దాం
- వచ్చే 8--10 నెలలు అప్రమత్తంగా ఉండాలి
- దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం.. నవంబర్ తొలి వారంలో ఢిల్లీకి
- కేంద్రాన్ని అదనపు విద్యుత్, నిధులు కోరతాం
- రైతులకు అండగా ఉంటాం.. ఉపాధి హామీతో కూలీలకు పని కల్పిస్తాం

తెలంగాణలో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో నీరు, విద్యుత్ కొరత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం 209 టీఎంసీల నీరే అందుబాటులో ఉందని, తాగునీటి అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు యాసంగిలో వరి సాగును వాయిదా వేసుకుని, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపాలని విజ్ఞప్తి చేశారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అఖిలపక్ష సహకారంతో కేంద్రం నుంచి అదనపు విద్యుత్, నిధులు సాధించేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించారు.


03

మాంసం తినే మహిళలు వందేండ్లు బతికే చాన్స్

- వందేళ్లు జీవించే అవకాశంపై చైనా అధ్యయనంలో ఆసక్తికర అంశాలు
- శాకాహారులతో పోలిస్తే 44 శాతం అధిక అవకాశమని వెల్లడి
- 80 ఏళ్లు దాటిన ఐదు వేల మంది మహిళలపై పరిశోధన
- బరువు తక్కువగా ఉన్న మహిళల్లోనే ఈ వ్యత్యాసం
- బరువు ఎక్కువగా ఉన్నవారిలో కనిపించని తేడా
- అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురణ

03

శాకాహారం తినేవారే ఎక్కువ కాలం జీవిస్తారన్న అభిప్రాయానికి భిన్నంగా చైనాకు చెందిన ఓ అధ్యయనం ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. బరువు తక్కువగా ఉన్న మాంసాహార మహిళలు 100 ఏళ్లు జీవించే అవకాశం, శాకాహార మహిళలతో పోలిస్తే 44 శాతం ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. 80 ఏళ్లు దాటిన ఐదు వేల మంది మహిళలపై నిర్వహించిన ఈ పరిశోధన వివరాలు ఐఅమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లిలో ప్రచురితమయ్యాయి. అయితే అధిక బరువున్న మహిళల్లో మాత్రం ఈ వ్యత్యాసం కనిపించలేదని అధ్యయనం పేర్కొంది.





విద్యుత్ కోతలకు మీ వైఫల్యమే కారణం!

- సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు
- బొగ్గు నిల్వలు సిద్ధం చేయడంలో నిర్లక్ష్యం చేశారని ఆరోపణ
- విద్యుత్ రంగంపై సమీక్షలు నిర్వహించలేదని మండిపాటు
- ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ
- వైఫల్యాలను అధికారులపైకి నెడుతున్నారని ఆరోపణ
- నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ అదే తీరని వ్యాఖ్య
- ఎల్‌నినోను కోవిడ్‌తో పోల్చడంపై హరీశ్‌రావు అభ్యంతరం
- ప్రభుత్వం తన తప్పిదాలను గుర్తించాలని హితవు

హైదరాబాద్, అక్టోబర్ 15 (మహా ప్రభ)

తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ విమర్శలు తీవ్రతరమయ్యాయి. రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని విమర్శించారు. అధికారులపై చర్యల హెచ్చరికలు చేసే ముందు పాలనలోని లోపాలను గుర్తించాలని హితవు పలికారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు, సరఫరా సమస్యలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్‌రావు మండిపడ్డారు. అవసరమైన బొగ్గు నిల్వలను ముందుగానే సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు తొమ్మిది నెలలుగా హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. సమస్య తీవ్రతరమైన -మిగతా 3 లో


03

హిందువులపై సామూహిక కాల్పులకు కుట్ర

- షికాగో సమీపంలో 19 ఏళ్ల యువకుడి అరెస్ట్
- అరోరాలోని హిందూ ప్రార్థనా స్థలమే లక్ష్యంగా పథకం
- హిందువులను పెద్ద సంఖ్యలో చంపాలన్న కుట్ర
- భారతీయులపై ద్వేషంతో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు
- కుట్రను గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన భారత్

సింగరేణి కార్మికుల పాట్టకొట్టిన చరిత్ర బీఆర్ఎస్‌దే

18 గనుల మూసివేతతో 40 వేల మంది కార్మికులకు అన్యాయం

- పదేళ్ల పాలనలో ఒక్క గనినీ కాపాడలేకపోయారని పొంగులేటి విమర్శ
- గనుల వేలంలో పాల్గొనకుండా సంస్థకు నష్టం చేశారని ఆరోపణ
- మూడు గనుల వేలంలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ రెడ్డి గెలుపే లక్ష్యం కావాలి
- పట్టభద్రుల ఓటు నమోదు, పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి
- వరంగల్ జిల్లాలో 47 వేల మంది పట్టభద్రుల ఓట్లు
- కాంగ్రెస్ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:అక్టోబర్ 15 (మహా ప్రభ)

సింగరేణిలో 18 గనులను మూసివేసి 40 వేల మంది కార్మికుల జీవితాలను రోడ్డున పడేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. పదేళ్ల పాలనలో ఒక్క గనినైనా కాపాడలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సింగరేణి విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. గనుల వేలంలో పాల్గొనకుండా సంస్థకు అన్యాయం చేసిన ఆ పార్టీకి ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. -మిగతా 3 లో

భారత్‌ను వదిలి వెళ్లిపో

నటుడు ఇమ్రాన్ ఖాన్‌కు ముంబై పోలీసుల నోటీస్



ముంబై అక్టోబర్ 15 (మహా ప్రభ)

భారతదేశాన్ని వదిలి వెళ్లిపోవాలంటూ నటుడు ఇమ్రాన్ ఖాన్‌కు ముంబై పోలీసులు నోటీస్ జారీ చేశారు. దీనికి ఈ నెల 28వ తేదీని డెడ్‌లైన్‌గా విధించారు. సీఈసీ రాజీనామా కోరుతూ అక్టోబర్ 10న ముంబైలోని క్రాంతిమైదానంలో జరిగిన నిరసనలో ఇమ్రాన్ పాల్గొన్నారు. నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా జూలై 22, 23 తేదీల్లో సీజేపీ జరిపిన ఆందోళనలో కూడా ఆయన పాల్గొన్నారు. ముంబైలో ఆందోళన తర్వాత అతడిని, గర్ల్‌ఫ్రెండ్, నటి లేఖా వాషింగ్టన్, కజిన్ జైన్ మేరీఖాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇమ్రాన్ ఖాన్ భారతీయుడు కాదని, భారత పౌరసత్వం లేకున్నా మన దేశంలో జరిగిన ఆందోళనలో పాల్గొని వీసా, వలస చట్టాలను అతిక్రమించాడని ముంబై పోలీసులు తెలిపారు.

మహిళపైనా 'గ్యాంగ్ రేప్' కేసుపెట్టొచ్చు

ఢిల్లీ హైకోర్టు చరిత్రాత్మక తీర్పు



న్యూఢిల్లీ అక్టోబర్ 15 (మహా ప్రభ)

ఒక మహిళ స్వయంగా లైంగిక చర్యకు పాల్పడకపోయినా బాధితురాలిపై జరిగిన అత్యాచారానికి సహకరించినప్పుడు క్రిమినల్ చట్టం ప్రకారం ఆమెపై సామూహిక లైంగిక దాడి కేసును నమోదు చేయవచ్చని ఢిల్లీ హైకోర్టు గురువారం ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. గతంలో సామూహిక లైంగిక దాడికి సహకరించిన మహిళలు తీవ్రమైన ఆరోపణల నుంచి తప్పించుకోవడానికి వీలు కల్పించిన చట్టంలోని లొసుగును ఈ తీర్పు పరిష్కరించింది. ఒక మహిళ తన మైనర్ కుమార్తెను మరో నిందితుడితో లైంగిక సంబంధం కలిగి ఉండేలా బలవంతం చేసిందనే ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈ తీర్పు వెలువడింది. ఈ నేరంలో భాగస్వామిగా ఉన్న తల్లిపై అభియోగాలు నమోదు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ కోర్టు ఈ తీర్పును వెలువరించింది. ఒక మహిళపై ఐపీసీ సెక్షన్ 376డీ, బీఎన్ఎస్ సెక్షన్ 70 కింద సామూహిక లైంగిక దాడి నేరాన్ని మోపలేమని చెప్పడానికి ఎటువంటి ఆధారం లేదని ఈ కోర్టు భావిస్తున్నది. ప్రస్తుత తీర్పులో లేవనెత్తిన ప్రశ్నకు ఇదే సమాధానం అని హైకోర్టు పేర్కొంది.

11 మందికే అనుమతి



న్యూఢిల్లీఅక్టోబర్ 15 (మహా ప్రభ)

ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఈ నెల 16న నిర్వహించే ఆందోళనకు భారీగా పౌరులు తరలి రావాలని సీజేపీ పిలుపునిచ్చిన క్రమంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. శుక్రవారం నాటి నిరసనకు పౌరులు తరలి రావద్దని ఢిల్లీ పోలీసులు గురువారం విజ్ఞప్తి చేశారు. ఆ రోజు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో తగిన ప్రదేశంలో జాతీయ జెండాలను పట్టుకుని జాతీయగీతం పాడేందుకు 11 మంది బృందానికి తాము సౌకర్యాలు కల్పించగలమని, ఈ నిరసనలో ప్రజలు పాల్గొనవద్దని వారు కోరారు. కన్నాట్‌ప్లేస్, పరిసరాల్లో 163 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్టార్ లింక్ ఓ యుద్ధ సాధనం.. ఇరాన్ ప్రకటన

టెహ్రాన్ అక్టోబర్ 15 (మహా ప్రభ)



ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ కంపెనీ స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలపై కఠిన చర్యలు తీసుకొంటూనే ఉంటామని ఇరాన్ ప్రకటించింది. దాన్ని తమ దేశ శత్రువుల చేతిలో ఒక యుద్ధ ఆయుధంగా ఇరాన్ సీనియర్ సైబర్ అధికారి ఒకరు అభివర్ణించారు.అమెరికా, ఇజ్రాయెల్‌తో తమ దేశానికి ఘర్షణ కొనసాగుతున్న నేపథ్యంలో స్టార్‌లింక్ ఇంటర్నెట్‌పై కఠిన పరిమితులు విధిస్తామని తెలిపారు.

వాయు కాలుష్య నివారణలో అట్టడుగున భారత్



న్యూఢిల్లీ అక్టోబర్ 15 (మహా ప్రభ)

ప్రపంచ వాతావరణ, ఆరోగ్య కూటమి(జీసీహెచ్ఏ) తాజాగా విడుదల చేసిన ఆరోగ్యకరమైన జాతీయ నిర్ణీత సహకారం(ఎన్‌డీసీ) స్కోర్‌బోర్డ్ ప్రకారం భారత్ తన జాతీయ వాతావరణ ప్రణాళికలో ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైంది. ఈ సంవత్సరానికి సంబంధించిన మదింపులో భారత్ 32కు గాను కేవలం 2 పాయింట్లు మాత్రమే సాధించి అట్టడుగు స్థానంలో నిలిచింది.ఈ నివేదిక ప్రకారం భారత్ ఉద్గారాల లక్ష్యాలు పారిస్ ఒప్పందానికి అనుగుణంగా లేవు. అవి మానవ ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. భారత్‌పై వాయు కాలుష్యం కారణంగా సంభవించే మరణాల భారం చాలా ఎక్కువగా ఉంది. అయినా భారత్ ఈ విషయాన్ని తన ఎన్‌డీసీ ప్రణాళికలో పేర్కొనలేదు.

ఇద్దరు బంగ్లాదేశీయులకు సౌదీలో మరణశిక్ష



రియాద్ అక్టోబర్ 15 (మహా ప్రభ)

ఇద్దరు బంగ్లాదేశీయులకు సౌదీలో మరణశిక్ష విధించడం సంచలనంగా మారింది. సౌదీ అంతర్గత వ్యవహారాల శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. పవిత్ర నగరమైన మక్కాలోని ఓ మసీదులో ఇద్దరు బంగ్లాదేశీ పౌరులు నజెరుల్ ఇస్లాం అబ్దుల్ బాసిర్, సితి అక్తర్ అనైతిక కార్యకలాపాలకు పాల్పడ్డారు. దీంతో ఇద్దరినీ భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి.విచారణలో వీరిద్దరూ దోషులుగా తేలడంతో ఇస్లామిక్ చట్టం ప్రకారం మరణశిక్ష విధించారు. అయితే ఆ ఇద్దరు ఎలాంటి అనైతిక చర్యలకు పాల్పడ్డారో మాత్రం వివరించలేదు.

అమెరికా వర్సిటీలో మహిళపై లైంగిక దాడి

బయట నిలబడి పురుషుల కేరింతలు



న్యూఢిల్లీ: అక్టోబర్ 15 (మహా ప్రభ)

అమెరికాలోని ఒక యూనివర్సిటీలో అత్యంత దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఓ 21 ఏండ్ల యువతిపై లైంగిక దాడి జరిగింది. న్యూయార్క్ పోస్ట్ కథనం ప్రకారం ఈ ఘటనలో పలువురు నిందితులు ఉన్నారు. బాధితురాలిపై బాత్‌రూమ్‌లో లైంగిక దాడి జరుగుతున్న సమయంలో మిగిలిన నిందితులు బయట ఉండి కేరింతలు కొడుతూ తమ వంతు కోసం వేచి ఉండటం అత్యంత దిగ్భ్రాంతికరంగా మారింది.షికాగో విశ్వవిద్యాలయం సమీపంలోని ఒక ఫ్రెటర్నిటీ పార్టీలో ఒక మహిళకు సంబంధించిన కేసును షికాగో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని స్థానిక మీడియా పేర్కొంది. మీడియా కథనం ప్రకారం బాత్‌రూమ్ బయట గుమికూడిన పలువురు పురుషులు కేరింతలు కొడుతూ, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తుండగా ఆ మహిళ లైంగిక దాడికి గురైంది. ఆ మహిళ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థిని కాదని పోలీసులు ధృవీకరించారు.

30 అడుగుల బొద్దింక దిష్టిబొమ్మ దహనం



న్యూఢిల్లీ అక్టోబర్ 15 (మహా ప్రభ)

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా సీజేపీ ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఢిల్లీలో ప్రతి ఏటా రామ్‌లీలా కార్యక్రమంలో రావణాసురుడు,కుంభకర్ణుడు, మేఘనాథుడి దిష్టిబొమ్మలు దహనం చేస్తుంటారు.అయితే ఈ ఏడాది ఈ ముగ్గురి దిష్టిబొమ్మలతో పాటు 30 అడుగుల బొద్దింక దిష్టిబొమ్మను కూడా దహనం చేయనున్నారు. పితాంపురలో రామ్‌లీలా కార్యక్రమాన్ని నిర్వహించే శ్రీ కేశవ్ రామ్‌లీలా కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నది.

రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో టపాసులు

కాల్చడంపై మహారాష్ట్రలో నిషేధం..

న్యూఢిల్లీ అక్టోబర్ 15 (మహా ప్రభ)



దీపావళి పండుగ రాబోతున్న వేళ టపాసులు కాల్చడంపై మహారాష్ట్రకు చెందిన బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రోడ్ల మీద, బహిరంగ ప్రదేశాలలో, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో టపాసులు కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మహారాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయం అమలవుతుందని తెలిపింది. ఈ అంశంపై గురువారం ఆదేశాలు జారీ చేసింది. దీపావళి, ఇతర పండుగల సందర్భంగా టపాసులు కాల్చడం వల్ల జరుగుతున్న వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కోర్టు తాజా ఆదేశాలు జారీచేసింది.జస్టిస్ గిరీష్ కులకర్ణి, జస్టిస్ నీలా గోఖలే ఆధ్వర్యంలోని బెంచ్ ఈ ఆదేశాలు ఇచ్చింది. ఇదే సమయంలో డీజేల వినియోగం, లౌడ్ స్పీకర్లు, డాల్బీ సౌండ్ సిస్టమ్స్, లేజర్ లైట్లపై కూడా స్పందించింది. వీటి వాడకం విషయంలో తగిన నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వానికి సూచనలు చేసింది. ఈ అంశంలో వారంలోగా స్పందించి, కఠిన చర్యలు అమలులోకి తేవాలని సూచించింది. పండుగల సందర్భంగా టపాసులు, సౌండ్ సిస్టమ్స్ వంటి వాటివల్ల తలెత్తుతున్న ఇబ్బందులపై దాఖలపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ సందర్భంగా కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఏ తరహా టపాసులు విక్రయించాలి.. వాటి తయారీలో నిబంధనలు వంటి వాటిపై స్పందించేందుకు కోర్టు నిరాకరించింది. గత నెలలో జరిగిన గణేష్ ఉత్సవాల సందర్భంగా కూడా కీలక ఆదేశాలు జారీ చేసింది. వినాయక ఉత్సవాల సందర్భంగా టపాసులు కాల్చవద్దని సూచించింది. తాజాగా స్పందించిన కోర్టు.. టపాసుల వల్ల వెలువడే విష వాయువులతో వృద్ధులు, పిల్లలు, రోగులు ఇబ్బంది పడతారని కోర్టు వ్యాఖ్యానించింది. కాలం మారుతోందని.. ఇప్పుడు ఈ విషయంలో మారాల్సిన తరుణం వచ్చిందని కోర్టు అభిప్రాయపడింది. ఇదే సమయంలో టపాసుల తయారీ, విక్రయాల వల్ల ఎందరికో ఉపాధి దొరుకుతుందన్న విషయాన్ని కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. టపాసులు కాల్చే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రీన్ లేదా ఎకో ఫ్రెండ్లీ టపాసులు కాల్చేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించింది.

బీఎస్ఎఫ్ క్యాంప్‌లో ఫుడ్ పాయిజనింగ్..

- 75 మంది సిబ్బంది ఆస్పత్రిపాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 15 (మహా ప్రభ)



మణిపూర్, ఇంఫాల్‌లోని బీఎస్ఎఫ్ (బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్) క్యాంపులో ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఈ ఘటనలో దాదాపు 75 మంది బీఎస్ఎఫ్ జవాన్లు అస్వస్థతకు గురయ్యారు. వీరితోపాటు మరో ముగ్గురు పౌరులు కూడా అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వీరందరినీ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స అందుతోంది. ఈ ఘటన గురువారం ఉదయం జరిగింది.ఉదయం బీఎస్ఎఫ్ జవాన్లు, ఇతర సిబ్బంది బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ఆ తర్వాత కొద్ది సేపటికి ఆహారం తిన్న 78 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు మొదలయ్యాయి. దీంతో వెంటనే వారిని అత్యవసర ప్రాతిపదికన స్థానిక రీజనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)కు తరలించారు. 78 మంది చికిత్స పొందుతుండగా.. వారి పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రాణాపాయం ఏమీ లేదన్నారు. అయితే, ఈ ఫుడ్ పాయిజనింగ్‌కు కారణం ఏంటనేది ఇంకా తెలియరాలేదు. అందరూ ఒకే ఆహారం తీసుకున్నారా.. వేర్వేరు పదార్థాలా అనేది కూడా తేలాలి. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు. సంబంధిత ఆహార పదార్థాల్ని అధికారులు సేకరించారు. వాటి పరిశీలన అనంతరం ఈ ఘటనకు గల కారణాలు తెలియరావచ్చు.

పది నెలల్లో మోదీ పభుత్వం కూలిపోతుంది!

- కార్యకర్తలకు రాహుల్ గాంధీ భరోసా
- భయపడొద్దు.. అండగా ఉంటా
- కేంద్రానికి వ్యతిరేకంగా యువత
- బీజేపీలో చేరిన నేతలపై వ్యంగ్యాస్త్రాలు
- ఎన్ఎస్యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ శ్రేణులతో టీ పార్టీ
- నిరసనల అనంతరం కార్యకర్తలతో రాహుల్ భేటీ



న్యూఢిల్లీ:
మరో పది నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కూలిపోతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. గురువారం ఎన్ఎస్యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో ఆయన టీ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా భయపడాల్సిన అవసరం లేదని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దేశ యువత కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలుస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన నాయకులు సైతం ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూసి బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు వారిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కార్యకర్తల్లో ధైర్యం నింపుతూ, కేంద్ర ప్రభుత్వంపై తన రాజకీయ విమర్శలను కొనసాగించారు.

ఉగ్రదాడులకు ఇక ఉక్కుపాదమే!



న్యూఢిల్లీ:
పాకిస్తాన్ నుంచి భారత్‌పై మరోసారి ఉగ్రదాడి జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోదని స్పష్టం చేశారు. శాంతి, చర్చలకు భారత్ కట్టుబడి ఉన్నంత మాత్రాన దాన్ని బలహీనతగా భావించవద్దని పాకిస్తాన్‌కు తేల్చిచెప్పారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన దేశ భద్రత, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వ్యూహంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో భారత్ వైఖరిలో నిర్ణయాత్మక మార్పు వచ్చిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గతంలో దాడులను ఖండించడంతో సరిపెట్టుకునే పరిస్థితి నుంచి, ఉగ్రవాదానికి దీటుగా బదులిచ్చే దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. దేశానికి ఎదురవుతున్న ముప్పును మూలాల నుంచే తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ వైమానిక దాడులు, సర్జికల్ స్ట్రైక్స్ ఇందుకు ఉదాహరణలని పేర్కొన్నారు.ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రక్షణ మంత్రి అన్నారు. దేశంలో శాంతి నెలకొనాలంటే సైనికంగా బలోపేతం కావడంతోపాటు, ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. దేశ భద్రత విషయంలో అప్రమత్తత, సంసిద్ధత అత్యంత కీలకమని పేర్కొన్నారు. సంప్రదాయ యుద్ధ ముప్పులతో పాటు డిజిటల్ సాంకేతికత ద్వారా ఎదురవుతున్న సవాళ్లపైనా రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారం వ్యాప్తి, అస్థిరత సృష్టించడం, అంతరాయాలు కలిగించడం, మోసం, విధ్వంసం వంటి ఐదు రకాల ముప్పులు దేశ భద్రతకు సవాలుగా మారుతున్నాయని వివరించారు.

సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

మొదటి తరువాయి

అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు మిగిల్చి ఆర్థికంగా నష్టపరిచారని విమర్శించారు. గతంలో సంస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించిన నాయకులు ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే లక్ష్యంతోనే బీఆర్ఎస్ నేతలు ప్రైవేటీకరణపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేని విమర్శలను కార్మికులు, ప్రజలు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణి ప్రయోజనాలను కాపాడిందని, ప్రస్తుతం కూడా సంస్థను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి ప్రైవేటీకరణపై వస్తున్న ఆరోపణలకు ఆందోళన చెందకుండా, సంస్థ ప్రయోజనాలు మరియు కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకునే చర్యలపై విశ్వాసం ఉంచాలని ఆయన సూచించారు.

మతం మారితే రిజర్వేషన్లు కట్

సుప్రీంకోర్టు స్పష్టీకరణ



, నేషనల్ బ్యూరో:
హిందూ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు మతం మారితే బీసీ రిజర్వేషన్ల ప్రయోజనాలు వర్తించవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హిందూ సామాజిక వర్గంలో ఉన్న సామాజిక వెనుకబాటుతనం అనేది ఆ వ్యక్తి మతం మారిన తర్వాత ఇతర సామాజిక వర్గాలకు బదిలీ కాదని ప్రశాంత్ కుమార్ మిశ్రా, చంద్రశేఖర్‌లతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. హిందూ మతం నుంచి ఇస్లాం మతంలోకి మారిన వారికి ప్రత్యేకంగా 'బీసీ ముస్లిం' కేటగిరీ కింద రిజర్వేషన్లు కల్పిస్తూ 2024లో తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే.. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం మద్రాస్ హైకోర్టు తీర్పును సమర్థించింది.

హిందువులపై సామూహిక కాల్పులకు కుట్ర

షికాగో, అక్టోబర్ 15
భారతదేశంపై ద్వేషంతో ఇల్లినాయిస్ స్టేట్ షికాగో నగర పరిధిలోని అరోరా ప్రాంతంలో హిందూ ప్రార్థనా మందిరంపై సామూహిక కాల్పులు జరపడానికి కుట్రపన్నిన 19 ఏండ్ల టీనేజర్‌ను యూఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. హిందూ ప్రార్థనా స్థలాన్ని లక్ష్యంగా చేసుకుని సామూహిక కాల్పులు జరపాలని, హిందువులను భారీగా చంపాలని కుట్రపన్నిన అలెగ్జాండ్రోస్ పాపరాకీస్ అనే యువకుడిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.అతడు భారతీయులపై విద్వేషం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమంలో పలు పోస్ట్‌లు పెట్టినట్లు గమనించారు. శ్వేతజాతి ఆధిపత్య భావజాలాన్ని వ్యక్తం చేస్తూ భారత సంతతి ప్రజలపై హింసను ప్రస్తావించే పత్రాన్ని అతని నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. కాగా, యూఎస్‌లోని ప్రార్థనా మందిరం వద్ద సామూహిక కాల్పులకు జరిగిన కుట్రపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

భారత్‌కు నేపాల్ ప్రధాని

- ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలి విదేశీ పర్యటన
- మూడు రోజుల పర్యటనకు సిద్ధమవుతున్న నేపాల్ ప్రధాని
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు
- భారత సీనియర్ మంత్రులతోనూ సమావేశాలు
- మౌలిక వసతులు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చ
- సరిహద్దు సమస్యలపైనా చర్చించే అవకాశం
- వరదల సమయంలో భారత్ అందించిన సాయానికి కృతజ్ఞతలు
- ఇరు దేశాల సంబంధాల బలోపేతంపై దృష్టి



నేషనల్ బ్యూరో:
నేపాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన బాలేంద్ర షా నవంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనకు ఇదే తొలి అధికారిక విదేశీ పర్యటన కానుంది. మార్చిలో బాధ్యతలు చేపట్టిన ఆయన, మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు సీనియర్ మంత్రులతో సమావేశమై ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. గతంలో నేపాల్ ప్రధానులుగా బాధ్యతలు చేపట్టిన పలువురు నేతలు తమ తొలి విదేశీ పర్యటనకు చైనాను ఎంచుకోగా, బాలేంద్ర షా భారత్‌కు రావాలని నిర్ణయించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని విస్తరించడం వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మౌలిక వసతుల అభివృద్ధి, జలవిద్యుత్ ప్రాజెక్టులు, సరిహద్దు సమస్యలు ప్రధాన చర్చనీయాంశాలుగా ఉండనున్నాయి. ఇరు దేశాలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాంతీయ సహకారంపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.ఇటీవల ఆగస్టులో భోటెకోషి ప్రాంతంలో సంభవించిన వరదల అనంతరం భారత్ నేపాల్‌కు 130 టన్నులకు పైగా సహాయ సామగ్రిని పంపించింది. సహాయక చర్యల కోసం రెస్క్యూ సిబ్బందిని కూడా అందించింది. ఈ సహాయానికి నేపాల్ ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. బాలేంద్ర షా పర్యటనతో భారత్--నేపాల్ సంబంధాల్లో కీలక అంశాలపై చర్చలకు అవకాశం ఏర్పడనుంది.

యాసంగిలో వరి సాగు వద్దు!

- రాష్ట్రంలో తీవ్ర నీటి, విద్యుత్ కొరత తప్పేలా లేదు
- రిజర్వాయర్లలో గతేడాది 400 టీఎంసీలు.. ఇప్పుడు 209 టీఎంసీలే
- అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిద్దాం
- వచ్చే 8--10 నెలలు అప్రమత్తంగా ఉండాలి
- దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం.. నవంబర్ తొలి వారంలో ఢిల్లీకి
- కేంద్రాన్ని అదనపు విద్యుత్, నిధులు కోరతాం
- రైతులకు అండగా ఉంటాం.. ఉపాధి హామీతో కూలీలకు పని కల్పిస్తాం



హైదరాబాద్,
సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం తీవ్ర నీటి, విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ విపత్తు కోవిడ్ తరహాలో ప్రజల జీవితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. యాసంగిలో వరి సాగును వాయిదా వేసుకోవాలని, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని ఆరుతడి పంటలకే పరిమితం కావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గురువారం మంత్రులతో ఎల్‌నినో పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన అనంతరం సచివాలయంలో సీఎం మీడియాతో మాట్లాడారు. శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరిస్తున్న ఈ ప్రకృతి విపత్తును తేలిగ్గా తీసుకోలేమన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని, రాష్ట్రంలోనూ సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెప్పారు. రాబోయే 8 నుంచి 10 నెలలపాటు ప్రభావం కొనసాగే అవకాశం ఉన్నందున ప్రభుత్వ శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. గతేడాది ఇదే సమయానికి రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 400 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం 209 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. కృష్ణా బేసిన్‌లో నీటి నిల్వలు సుమారు 72 శాతం, గోదావరి బేసిన్‌లో 40 శాతం మేర తగ్గినట్లు వివరించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు తాగునీరు అందించాల్సిన అవసరం ఉన్నందున నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని చెప్పారు. రానున్న నెలలు అత్యంత కీలకమని, మళ్లీ వర్షాలు వచ్చే వరకు నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. నీటి కొరత వ్యవసాయంతోపాటు పరిశ్రమలపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గతంలో సుమారు 14 వేల మెగావాట్ల స్థాయి నుంచి ప్రస్తుతం 20 వేల మెగావాట్లకు చేరిందని తెలిపారు. రైతులు ఇప్పటికే సాగు చేసిన పంటలు నష్టపోకుండా ఉండేందుకు అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయితే నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున యాసంగిలో వరి సాగును తగ్గించాలని, ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పంటలు వేయకుండా ఉండే రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం నిర్వహించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు. నవంబర్ తొలి వారంలో తన నేతృత్వంలో అఖిలపక్ష ప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అదనపు విద్యుత్, అవసరమైన నిధులు కోరనున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా విపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక వార్‌రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. ఐఏఎస్ అధికారి రామకృష్ణారావుకు సంబంధిత బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతోపాటు, ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ కూలీలకు పని కల్పించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు

విద్యుత్ కోతలకు మీ వైఫల్యమే కారణం!

మొదటి తరువాయి

తర్వాత అధికారులను సస్పెండ్ చేస్తామంటూ హెచ్చరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తన తప్పిదాలను అధికారులపైకి నెట్టిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే విధానాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాలు, ముందస్తు ప్రణాళికల్లో లోపాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని కోవిడ్ తరహా సంక్షోభంతో ముఖ్యమంత్రి పోల్చడంపైనా హరీశ్‌రావు స్పందించారు. ప్రకృతి విపత్తును ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎల్‌నినో కంటే ప్రభుత్వ పాలనే పెద్ద విపత్తుగా మారిందంటూ విమర్శించారు. అధికారులపై చర్యల హెచ్చరికలు చేసే బదులు, విద్యుత్ సంక్షోభానికి దారితీసిన కారణాలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సింగరేణి కార్మికుల పాట్లకొట్టిన చరిత్ర బీఆర్ఎస్‌దే

మొదటి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మూడు గనుల వేలంలో పాల్గొని సింగరేణిని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుందని తెలిపారు. వరంగల్‌లో గురువారం నిర్వహించిన వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఉమ్మడి వరంగల్ జిల్లా సన్నాహక సమావేశంలో పొంగులేటి ప్రసంగించారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను సీపీఐతో కలిసి 32 స్థానాల్లో కాంగ్రెస్ పక్షం బలంగా ఉందని చెప్పారు. మిగిలిన రెండు నియోజకవర్గాల్లోనూ గతంలో కాంగ్రెస్‌కు గట్టి పట్టు ఉండేదని గుర్తుచేశారు. ఈ రాజకీయ బలాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంగా మలుచుకోవాలని, కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులను నేరుగా కలిసి మొదటి ప్రాధాన్య ఓటు సర్వోత్తమ రెడ్డికి వేసేలా ప్రచారం నిర్వహించాలని అన్నారు. వచ్చే నెల 6వ తేదీ వరకు ఓటు నమోదు, పునరుద్ధరణకు అవకాశం ఉన్నందున దసరా తదితర పండుగలకు స్వగ్రామాలకు వచ్చే పట్టభద్రులను గుర్తించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్క వరంగల్ జిల్లాలోనే సుమారు 47 వేల మంది పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని పొంగులేటి అన్నారు. ఎన్నికలకు ముందుగానే కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడం పార్టీ సన్నద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రజలకు అనుకూలంగా పనిచేయాలంటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని మంత్రి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటానికి ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ఈ పోరాటానికి మరింత బలం చేకూర్చాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ పరస్పర అవగాహనతో పనిచేస్తున్నాయని విమర్శించిన ఆయన, ఆ పార్టీల రాజకీయ వ్యూహాలను కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని సూచించారు. సర్వోత్తమ రెడ్డి విజయమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

మాంసం తినే మహిళలు వందేండ్లు బతికే చాన్స్

- వందేళ్లు జీవించే అవకాశంపై చైనా అధ్యయనంలో ఆసక్తికర అంశాలు
- శాకాహారులతో పోలిస్తే 44 శాతం అధిక అవకాశమని వెల్లడి
- 80 ఏళ్లు దాటిన ఐదు వేల మంది మహిళలపై పరిశోధన
- బరువు తక్కువగా ఉన్న మహిళల్లోనే ఈ వ్యత్యాసం
- బరువు ఎక్కువగా ఉన్నవారిలో కనిపించని తేడా
- అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురణ



బీజింగ్
మాంసాహారం తినే మహిళలు వందేళ్లు జీవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చైనాలో నిర్వహించిన ఓ అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా బరువు తక్కువగా ఉన్న మాంసాహార మహిళలు, శాకాహారం తీసుకునే మహిళలతో పోలిస్తే వందేళ్లు జీవించే అవకాశం 44 శాతం అధికంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అయితే, ఈ ఫలితాలు అన్ని మహిళలకూ వర్తిస్తాయని భావించకూడదని, అధ్యయనంలో గుర్తించిన పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చైనీస్ లాంగిట్యూడినల్ హెల్తీ లాంగివిటీ సర్వేలో భాగంగా 80 ఏళ్లు దాటిన సుమారు ఐదు వేల మంది మహిళల ఆరోగ్య వివరాలను పరిశీలించారు. వారి ఆహారపు అలవాట్లు, శరీర బరువు, దీర్ఘాయుష్షు మధ్య ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేశారు. ఈ పరిశోధన ఫలితాలు అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమయ్యాయి. అధ్యయనం ప్రకారం, బరువు తక్కువగా ఉన్న మహిళల్లో మాంసాహారం తీసుకునేవారు వందేళ్ల వరకు జీవించే అవకాశంలో శాకాహారులతో పోలిస్తే ఎక్కువగా ఉన్నారు. అయితే, అధిక బరువు ఉన్న మహిళల్లో శాకాహారం, మాంసాహారం తీసుకునేవారి మధ్య ఇలాంటి వ్యత్యాసం కనిపించలేదు. గతంలో శాకాహారం తీసుకునేవారే ఎక్కువ కాలం జీవిస్తారనే అభిప్రాయాలు కొన్ని అధ్యయనాల్లో వ్యక్తమయ్యాయి. తాజా పరిశోధన మాత్రం ఆహారపు అలవాట్లతో పాటు శరీర బరువు, వయసు, మొత్తం ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఈ ఒక్క అధ్యయనం ఆధారంగా మాంసాహారమే దీర్ఘాయుష్షుకు కారణమని నిర్ధారించలేం.

MAHAA PRABHA NEWS
తెలుగు దినపత్రిక WWW.MAHAAPRABHA.COM
ఎడిటోరియల్
శుక్రవారం 16 -10-2026
నమస్తే మహాప్రభ



ఇది ఇంతటితో ఆగేలా లేదు



'గో'టితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చుకోవడం' అనే పచ్చి సామెతను తలపిస్తోంది దేశంలో ప్రస్తుత పరిస్థితి. 'సర్' ప్రక్రియపై మొదట్నుంచి అనుమానాలున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీల ఎన్నికల సందర్భంగా విపక్షాలనుంచి ఎన్నో విమర్శలు, నిర్దిష్ట ఆరోపణలు వచ్చినప్పటికీ ఎన్నికల కమిషన్ చర్యల్ని తప్పుబట్టగల ఆధారాలు అప్పట్లో లేవు. ఇప్పుడిప్పుడే ఒకటొకటిగా అన్నీ బయటకు వస్తున్నాయి. ఇసిలో ఏకాభిప్రాయం లేదని, సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలే ఏడాది కాలంగా అమలవుతున్నాయన్న మీడియా పరిశోధనాత్మక కథనం తర్వాత నిరసన దేశవ్యాప్తంగా పెల్లుబికింది. రాజకీయ పార్టీలకు అతీతంగా విద్యార్థులు, యువతరం, మేధావివర్గం, ప్రజాస్వామ్యవాదులు.. ఇలా విభిన్న వర్గాల వారు ఏకకంఠంతో గొంతెత్తారు. ముంబై, కోల్‌కతా, హైదరాబాద్.. ఇలా పెద్ద నగరాలకూ నిరసన వేడి విస్తరించింది. సిఇసి దిగిపోవాలని, 'సర్' రద్దు చేయాలని, చట్టవ్యతిరేక 'సర్' అమలుతో జరిగిన తప్పుడు ఎన్నికల్ని సమీక్షించాలన్న డిమాండ్‌ను నిరసనకారులు తెరపైకి తెచ్చారు. ప్రజాందోళన రోజురోజుకు బలపడుతూ వచ్చింది. ఢిల్లీలో నిరసన అణచివేత చర్యల్ని సుప్రీం కోర్టు తప్పుపట్టింది. పోలీసులకు పట్టినట్టు లేదు. కోర్టు చెప్పినా నిర్బంధ ఒరవడి ఇంకా కొనసాగుతూనే ఉంది. రద్దు చెల్లుబాటయ్యేనా? దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు జరపడాన్ని పూర్తిగా నిషేధిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఉత్తర్వులు చెల్లుబాటవుతాయా? న్యాయ సమీక్షకు అవి నిలుస్తాయా? అన్నది ఇప్పుడు ప్రశ్న. రద్దు నిర్ణయాన్ని ఖాతరు చేయకుండా ఆ ప్రదేశంలో చేరి, నిరసన తెలపడానికి యత్నించిన సిజెపి కార్యకర్తలు, ఇతర నిరసనకారుల్ని పోలీసులు మంగళవారం అడ్డుకున్నారు. వారిని నిర్బంధంలోకి తీసుకున్నారు. శాంతియుతంగా నిరసన తెలపడం పౌరుల ప్రజాస్వామిక హక్కు అని, వారిని నిర్బంధించకూడదని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా పోలీసులు లెక్కచేయలేదు. 'జంతర్ మంతర్ వద్ద నిరసనల్ని నిషేధించాం కనుక అడ్డుకున్నాం' అన్నది పోలీసుల ధీమా కావచ్చు. కానీ, అలా ఏకపక్షంగా నిరసనల్ని పూర్తిగా నిషేధించి, నిరసన స్థలాన్ని ఉన్న పళంగా మార్చడం సరికాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం లోగడ తీర్పు చెప్పింది. హైదరాబాద్ నగరం నడిబొడ్డున, ఇందిరా పార్కు సమీపంలోని 'ధర్నా చౌక్'ను ఎత్తివేసి, నగర శివార్లకు బదలాయించిన రాష్ట్ర ప్రభుత్వ చర్యని హైకోర్టు 2018 నవంబర్‌లో తప్పుబట్టింది. రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన 'ధర్నా చౌక్'ని కోర్టు పునరుద్ధరించింది. ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు, వి.హన్మంతరావు (కాంగ్రెస్), చాడ వెంకటరెడ్డి (సిపిఐ) తదితరుల ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిఐఎల్) సుమోటోగా స్వీకరించిన హైకోర్టు, ప్రభుత్వ చర్యల్ని తప్పుబట్టింది. ధర్నా చౌక్ పునరుద్ధరణకు ముందు, తర్వాత కూడా పలుమార్లు న్యాయస్థానం కల్పించుకొని, పౌరుల నిరసనలకు ప్రత్యేకంగా అనుమతులు ఇప్పించింది. ట్రాఫిక్ అంతరాయాలు, స్థానికుల అసౌకర్యాలను పోలీసులు తమ నిర్ణయానికి కారణంగా చూపినప్పటికీ కోర్టు అంగీకరించలేదు. తమ అసంతృప్తిని వ్యక్తపరచడానికి, అందుకు శాంతియుతంగా గుమిగూడడానికి పౌరులు రాజ్యాంగబద్ధమైన హక్కును కలిగి ఉన్నారని హైకోర్టు ధర్మాసనం నవంబరు 2018 తీర్పులో స్పష్టం చేసింది. తాజా ఢిల్లీ పరిణామాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు, రోడ్ల దిగ్బంధనం, మెట్రో స్టేషన్ల మూసివేత, ఇంటర్నెట్ నిలిపివేత, తీవ్ర నిర్బంధం వంటి సర్కారు చర్యల్ని సుప్రీం కోర్టు కూడా తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరించకూడదని స్పష్టం చేసింది. అయినా పోలీసులు నిరసనకారుల్ని అడ్డుకుంటూనే ఉన్నారు. జంతర్ మంతర్‌కు బదులు, దూరం గా మూడు స్థలాలను (రాంలీలా మైదాన్, బురారీ గ్రౌండ్, తూర్పు ఢిల్లీ సిబిడి (గ్రౌండ్) ధర్నాలకు, నిరసనలకు ప్రత్యామ్నాయంగా చూపించామని ప్రభుత్వ పెద్దలంటున్నారు. దారులు మూయడమే ! ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థల్లో కొన్ని సమస్యలకు సంప్రదాయకమైన పరిష్కార పద్ధతులున్నాయి. అందులో సంప్రదింపులు, చర్చల ప్రక్రియ ఒకటి. ఆ పంథాకు పాలకులు మెలమెల్లగా దారులు మూసేస్తున్నారు. ఎవరితో చర్చించాలి? ఏం చర్చించాలి? అనే పెడసరపు మాటలు చెబుతున్నారు. ఏదైనా కీలక ప్రజా సంబంధ విషయంలో నిరసనకారులకు, సర్కారుకు మధ్య సయోధ్య బెడిసి, ఎడం పెరిగి, ప్రతిష్టంభన ఏర్పడినపుడు చర్చల ప్రక్రియ సాగేది. ప్రభుత్వం తరఫున కొందరు పెద్దలు, నిరసన ఆందోళన కారుల తరఫున కొందరు చర్చల్లో పాల్గొనేది. ఆ ఆనవాయితీయే కనుమరుగవుతోంది. అంతెందుకు నిన్నటికి నిన్న 'నీట్' పేపర్ లీక్ నిరసనల సందర్భంగా పరిస్థితి విషమించినప్పుడు కేంద్ర మంత్రులు చొరవ తీసుకొని సిజెపి ప్రతినిధులతో చర్చలు జరిపారు. విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ కార్యరూపం దాల్చి నిరసన ఉపసంహరణ అన్నది సదరు చర్చల ఫలితంగా జరిగిందే! మరి తాజా వివాదంలో.. పరిస్థితి ఇంతదాకా వస్తుందని సర్కారు వ్యూహకర్తలు ముందు భావించినట్టు లేదు. ఇసిలో జరిగిన తప్పిదాలను గుర్తించడానికి, గుర్తించినా అంగీకరించడానికి సిద్ధపడలేదు. దాంతో తప్పును సరిదిద్దుకునే ఆలోచనే చేయడం లేదు. ఫలితంగా సమస్య పరిష్కారమయ్యే సూచనలు కనబడటం లేదు. శాంతియుత నిరసన హింస కిందకు మళ్లే ఆస్కారం లేనపుడు కూడా పోలీసులు కర్కశంగా నిరసనల్ని అణచివేస్తున్నారన్నది ఆందోళనకారుల ఆరోపణ. సందర్భాన్ని, సన్నివేశాన్ని రిపోర్టు చేస్తున్న మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లను కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. ప్రత్యర్థుల కింద జమచేస్తున్నారు. అదే సమయంలో సివిల్ దుస్తుల్లో వుండి లాఠీలతో నిరసనకారులపై దాడిచేస్తూ రెచ్చిపోతున్న వారిని, కార్లలో లాఠీలు, ఇతర ఆయుధాలతో నిరసన స్థలిలో తచ్చాడుతున్న వారిని పోలీసులు చూసీచూడనట్టు ఉపేక్షిస్తున్నారు. దీనిపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. శాంతి భద్రతల్ని కాపాడే తమ ప్రాథమిక బాధ్యతల్ని పోలీసులు ఔట్ సోర్సింగ్ చేశారా? కిరాయి గూండాల్ని అద్దెకు తెచ్చుకున్నారా? అనే వ్యంగ్య వ్యాఖ్య లూ ప్రజాక్షేత్రంలో వినిపిస్తున్నాయి. ప్రజాస్వామ్య పద్ధతులకు తిలోదకాలిచ్చి, పెడపోకడలకు పాలకులు పీటలు వేస్తున్నారని సామాజికవేత్తలు విమర్శిస్తున్నారు. చట్టబద్ధ పాలన (రూల్ ఆఫ్ లా)కు కట్టుబడాల్సిన పోలీసులు సర్కారు కట్టుబానిసల్లా పనిచేయడమేకాక విధి నిర్వహణల్లో ఉన్న జర్నలిస్టుల్ని కూడా ఆందోళన, నిరసనకారుల్లో జమచేసే దారుణానికి ఒడిగడుతున్నారు.

దేవరకొండలో ఎగ్జిబిషన్ ప్రారంభం..

-వంట పాత్రలు కొనుగోలు చేసి బోణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి

-ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జ్యోతి ప్రసన్న





దేవరకొండ అక్టోబర్ 15(మహాప్రభ)

దసరా పండుగను పురస్కరించుకుని దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వారి సతీమణి జ్యోతి ప్రసన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లు, వినోద కార్యక్రమాలను పరిశీలించారు. ఎగ్జిబిషన్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే సతీమణి జ్యోతి ప్రసన్న వంట పాత్రల స్టాల్‌ను సందర్శించి, పలు వంట పాత్రలను కొనుగోలు చేసి వ్యాపారులకు తొలి విక్రయంతో బోణీ చేశారు. పండుగ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ప్రోత్సాహం లభించేలా ఆమె కొనుగోళ్లు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు ఆనందాన్ని అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఉపయోగపడతాయని అన్నారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆటవస్తువులు, అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆటలు ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. దసరా సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్నారులకు వినోదంతో పాటు కుటుంబ సభ్యులందరికీ ఉత్సాహాన్ని అందించేలా ఎగ్జిబిషన్‌ను ఆస్వాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహమ్మద్ రయీస్, పట్టణ కౌన్సిలర్లు, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..
ఉన్నత లక్ష్యాలను సాధించాలి





-విద్యార్థులకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పిలుపు

దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 15 మహాప్రభ

దేవరకద్ర: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పిలుపునిచ్చారు. దేవరకద్ర మండలం అడివి అజిలపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యే వ్యక్తి అభ్యున్నతికి పునాది అని, పట్టుదలతో చదివితేనే జీవితంలో ఆశించిన ఉన్నత శిఖరాలను చేరుకోగలమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకుని ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

అనంతరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్యారంగ బలోపేతం, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-టీజీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో లలితా త్రిపుర సుందరి దేవికి ప్రత్యేక పూజలు

హైదరాబాద్, అక్టోబర్ 15 మహాప్రభ

హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) కార్యాలయంలో టీజీఎన్‌జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి.ఫక్రుద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ మాతా లలితా త్రిపుర సుందరి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి టీజీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని ముజీబ్, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతోపాటు ఉద్యోగుల ఐక్యత, సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం కోశాధికారి ఉమారెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి, కార్యదర్శి శైలజ, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, హైదరాబాద్ అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఖలీద్ అహ్మద్, బోలిగిద్ద శంకర్, పబ్లిక్ సెక్రటరీ వైదిక్ శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ముకీద్ ఖురేషి, ఏపీఆర్వో వహీద్, కేంద్ర సంఘం నాయకులు గీత, వరలక్ష్మి, నాగిరెడ్డి, సంతోష్, ఉస్మాన్ భాయ్, రామకృష్ణ, మహమ్మద్, స్కూల్ ఎడ్యుకేషన్ కేంద్ర యూనియన్ ఉపాధ్యక్షుడు భాస్కర్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు ఆర్.అశోక్, ముజ్జాయిద్, స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం ఉపాధ్యక్షుడు రుగేష్, సంయుక్త కార్యదర్శి జయంతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రియ, మొయిన్, ఫోరం సంయుక్త కార్యదర్శులు రమేష్, సుదర్శన్, శ్రీనివాస్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెర్రూస్ అహ్మద్, శివ, శేఖర్, పబ్లిక్ సెక్రటరీ అరుణజ్యోతి, కల్చరల్ సెక్రటరీ అఖీల్ ఉద్దీన్, యోగి, శివ పాల్గొన్నారు. అలాగే విజయలక్ష్మి, జి.రాజ్‌కుమార్, సుగుణ రెడ్డి, రాజేశ్వరి, శ్రీకాంత్, రాజేందర్, అర్చన, హైమావతి, రాజశేఖర్, సెక్టోరియల్ అధికారులు, ఉద్యోగులు అన్వర్, ఉమాదేవి, ఖనీజ్ ఫాతిమా, మంజు, షోయబ్ అహ్మద్, ఫయాజ్, ఇమ్రాన్, సునీత, సుజాత, రామకాంత్, భగలక్ష్మి, అనిల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కునారి వల్లీ స్వరూపి, స్వాతి, శిల్ప, నూరుద్దీన్, జగదీశ్, కృష్ణ, సాగర్, మురళి, నవీన్, రోహిత్, విజయ్, మధు, సాయి, సరిత, సుందర్, శివజ్యోతి రెడ్డి, సీతారాం, రాజమున్నస్వామి, సౌజన్య, సుకన్య, ఖుషాల్, పరమేశ్, రవికాంత్, రవి, దామోదర్, మహేందర్, శశికళ, లత, రేణుక, నర్సింగ్, రోషన్, సర్పరాజ్, లక్ష్మీపతి, లక్ష్మి, మార్థమ్మ తదితరులు పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలు, అమ్మవారి పూజలతో కార్యాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



పండుగ వేళ పాలపిట్ట ను పట్టవద్దు

పాపన్నపేట, అక్టోబర్ 15 (మహాప్రభ)

దసరా పండుగ వేళ పాలపిట్టను బంధించవద్దని ఫారెస్ట్ బీట్ అధికారి అర్జున్ సూచించారు. గురువారం పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన గ్రామాభివృద్ధి సమీక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కోతులు,అటవీ పందుల బెడద,అటవీ స్థల సేకరణ అనుమతుల కోసం గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలన్నారు. అ



తీర్మానాన్ని జిల్లా అధికారులకు పంపిస్తే వారు పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ,విష్ణువర్ధన్,తహసీల్దార్ సతీష్ కుమార్,ఫారెస్ట్ బీట్ అధికారిణి శారద,సర్పంచులు పావని గౌడ్,పంకజ కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

రామాయంపేటలో విషాదం

- వాంతులు, విరేచనాలతో ఆసుపత్రికి తీసుకొచ్చిన చిన్నారి మృతి



రామాయంపేట అక్టోబర్ 15 మహాప్రభ
మెదక్ జిల్లా కల్వకుంట గ్రామానికి చెందిన కుటుంబం తమ ఆరు నెలల చిన్నారి తన్నుశ్రీకి వాంతులు, విరేచనాలు కావడంతో చికిత్స కోసం రామాయంపేటలోని సన్ రిచ్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ చికిత్స అందిస్తుండగానే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సరైన సమయంలో సరైన వైద్య సేవలు అందించారా? వైద్యుల నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వారు కోరుతున్నారు. ఈ ఘటనతో కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. ఎంతో ఆశతో ఆసుపత్రికి తీసుకొచ్చిన చిన్నారి తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. చిన్నారి మృతిపై వచ్చిన ఆరోపణలు ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. వైద్యుల నిర్లక్ష్యం ఉందా లేదా అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆసుపత్రి యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది. బాధిత కుటుంబ సభ్యులు ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు.

కన్నుల పండువగా కుంకుమార్చన




పాపన్నపేట, అక్టోబర్ 15 (మహా ప్రభ)
పాపన్నపేట నీలాగైనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహసంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 5 వ రోజు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికీ ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్చకులు విశ్వనాథం శర్మ,యువసేన యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ గా.... ఏడుపాయల దుర్గమ్మ తల్లి

-ఘనంగా బోనాల వేడుక



పాపన్నపేట, అక్టోబర్ 15(మహా ప్రభ)
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 5 వ రోజు గురువారం వనదుర్గమ్మను మహలక్ష్మీ (స్కందమాత) రూపంలో,పెసర రంగు వస్త్రాలంకరణ,వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు మాతకు విశేష పూజలు చేపట్టారు. దేవస్థాన సమీపం లోని గోకుల్ షెడ్ లో ఉత్సవాలు అట్టహసంగా జరుగుతున్నాయి. బోనాల వేడుక అట్టహసంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వీరేశం,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు .

సర్వోత్తమ్ రెడ్డి విజయానికి కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి

-ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ అక్టోబర్ 15(మహాప్రభ)
త్వరలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి ఇప్పటి నుంచే సమన్వయంతో కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఇచ్చిన సూచనలు, ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. దేవరకొండలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి, ఓటరు నమోదు పురోగతి, పార్టీ శ్రేణుల బాధ్యతలు, నియోజకవర్గంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈయొక్క సమావేశంలో మండలాల అధ్యక్షులు నెర్మటి సతీష్ రెడ్డి, వాంకునావత్ బిక్కు నాయక్, కాసర్ల వెంకటేశ్వర్లు, దొండేటి మల్లారెడ్డి, మావిల్ల లక్ష్మినారాయణ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు లోకసాని కృష్ణయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జర్పుల బధ్యా నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్ పాల్గొన్నారు.

ఆశ్చర్యం.. ఆరాధన.. ఆధ్యాత్మికత..





-దేవి నవరాత్రులు.. దసరా మహోత్సవం
-శక్తి ఆరాధనకు సంకేతం.. చెడుపై మంచి విజయం.. సమాజానికి స్ఫూర్తి
-నవరాత్రులలో తొమ్మిది రూపాల్లో అమ్మవారి దర్శనం
-దసరా.. ధర్మానికి జయబోష
-ప్రతి ఇంటోనూ మన సంస్కృతి, సాంప్రదాయాల పండుగ

ప్రత్యేక ప్రతినిధి, దేవరకద్ర నియోజకవర్గం మహాప్రభ
దేవి నవరాత్రులు భారతీయ సంస్కృతిలో శక్తి, భక్తి, ధర్మాలకు ప్రతీక. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి వివిధ రూపాలను ఆరాధించడం మన సంప్రదాయం. ఆధ్యాత్మికంగా, సమాజంగా ప్రజలలో స్ఫూర్తిని కలిగించే ఈ పండుగ చివరి రోజున దసరా రూపంలో ధర్మం, సత్యం విజయం సాధిస్తాయని మనకు గుర్తు చేస్తుంది.

నవరాత్రుల విశిష్టత
చైత్ర, శారద నవరాత్రులు రెండూ విశేషమైనవి. శరనవరాత్రులు ముఖ్యంగా భక్తుల్లో ఎక్కువ ఉత్సాహాన్ని కలిగిస్తాయి. అమ్మవారిని దుర్గ, లక్ష్మి, సరస్వతి రూపాల్లో ఆరాధిస్తూ తొమ్మిది రోజుల పాటు ఉపవాసాలు, పూజలు, భజనలు నిర్వహిస్తారు. ప్రతి రోజు ఒకూ రూపానికి



ప్రత్యేకమైన పూజా విధానం ఉంది. ఇది మనలోని భయాలను, నిరాశలను తొలగించి, ఆత్మవిశ్వాసం నింపుతుంది.

సమాజానికి సందేశం
ఈ పండుగ మనకు ధైర్యం, సత్యం, సహనం, కర్తవ్యబోధను నేర్పుతుంది. అమ్మవారి ఆరాధనతో కుటుంబాలలో ఐక్యత పెరుగుతుంది. చెడు అలవాట్లకు, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలనే స్ఫూర్తిని ఇస్తుంది.
ప్రతి ఒక్కరూ ఇలా చేయాలి
ఇంట్లో దీపం వెలిగించాలి
అమ్మవారికి పూలు సమర్పించాలి
మంచి మాటలు, మంచి పనులు చేయాలి
పర్యావరణాన్ని కాపాడాలి

దసరా.. విజయదశమి
నవరాత్రుల తొమ్మిదో రోజు మహా నవమితో ముగిసి, తదుపరి రోజు విజయదశమిగా జరుపుకుంటారు. ఈ రోజు శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించినట్టు పురాణాలు చెబుతున్నాయి. అందుకే దసరా పండుగను 'చెడుపై మంచి విజయం'గా భావిస్తారు. ఆయుధ పూజ, విద్యారంభం, కొత్త కార్యమామలకు ఇది శు భారంభం.

ముగింపు
దేవి నవరాత్రులు, దసరా పండుగలు మన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు, సమాజానికి మార్గదర్శకం. ఈ పండుగలను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ద్వారా జీవితంలో వెలుగు, శాంతి, సంతోషం నిలుస్తాయి.
అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సంతోషం, సమృద్ధి కలగాలి

కళ్యాణ లక్ష్మి 62 మంది లబ్ధిదారులకు రూ.71.92 లక్షల చెక్కుల పంపిణీ

-అర్హులైన నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 15 (మహాప్రభ)
పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ, డిండి, నేరేడుగొమ్ము, చందంపేట, కొండమల్లేపల్లి మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.71,92,000 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. ఆడబిడ్డల వివాహాల కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా





కుటుంబాలకు కొంత ఆర్థిక ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాలు నాయక్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందించడంలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. రైతులు, మహిళలు, పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్కు నాయక్, నెర్మటి సతీష్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, దొండేటి మల్లారెడ్డి, మావిల్ల లక్ష్మినారాయణ, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జర్పుల బధ్యా నాయక్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్, రామావత్ లాలునాయక్, కొప్పుల సురేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అట్టహసంగా .. బోనాలు

పాపన్నపేట, అక్టోబర్ 15(మహాప్రభ)
కొత్తపల్లిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మండపంలో కొలువు దీరిన దుర్గమ్మకు అర్చకులు విశేష పూజలు చేశారు. శుక్రవారం బోనాల కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ కాంతులతో ప్రకాశిస్తున్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపాతి రాజు.

మెదక్ జిల్లా -15అక్టోబర్ (మహాప్రభ).
బతుకమ్మ సంబరాలలో భాగంగా చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మరియు కమిషనర్ వై నవీన్ ఆధ్వర్యంలో గురువారం మెదక్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్, మహిళ కౌన్సిల్ సభ్యులు, మహిళా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు అందరు కలిసి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి, కౌన్సిలర్స్,మున్సిపల్ సిబ్బంది హాజరైనారు.



రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థులు ఎంపిక

జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



గాంధారి: అక్టోబర్ 15 (మహాప్రభ)
మండలంలోని పోతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్-14 హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా నవ్య భారతి హైస్కూల్ లో గురువారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి బాల బాలికల ఎస్జీఎఫ్ అండర్-14 హ్యాండ్ బాల్ ఎంపిక పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి, 8వ తరగతి చదువుతున్న బస్సి రేఖ, బస్సి సురేఖ, 9వ తరగతి సాత్విక, అభినయ్ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు తెలిపారు.వీరు మహబూబ్ నగర్ జిల్లాలో ఈ నెల 16 నుండి 19 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాల్ రాజ్, ఉప సర్పంచ్ సంజీవ్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సాబెర్, గ్రామస్తులు అభినందించారు.

కొండమల్లేపల్లిలో ఘనంగా జరిగిన ఐఎంఏ దసరా దాండియా ఏకం వేడుకలు.



దేవరకొండ డివిజన్అక్టోబర్ 15 (మహాప్రభ).
కొండ మల్లేపల్లి మండలం ఇండియన్మెడికల్అసోసియేషన్ (ఐఎంఏ), దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మల్లేపల్లిలోని వీడియన్ ఫంక్షన్ హాల్‌లో దసరా దాండియా ఏకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ప్రాంతానికిచెందినవైద్యులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.డి సి హెచ్ ఎస్ డా. భాను ప్రసాద్ ఐఎంఏ.దేవరకొండసభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుక వైద్యులు మరియు వారి కుటుంబ సభ్యులు ఒకచోటచేరి,స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ దసరా పండుగ స్ఫూర్తిని ఆనందంగా పంచుకునే అవకాశాన్ని కల్పించింది.సభ్యుల ఆత్మీయత,ఐక్యత,చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం ఉత్సాహభరితంగాసాగింది. హాజరైన ప్రతిఒక్కరి సహకారం.మరియు భాగస్వామ్యంతో ఈవేడుక ఘన విజయాన్ని సాధించింది. ఇలాంటిసాంస్కృతిక సమ్మేళనాలు వైద్య నిపుణుల మధ్య స్నేహ భావంసహకారం మరియు సాన్నిహిత్యాన్ని పెంపొందించడమే కాకుండా, వృత్తిపరమైన బాధ్యతలకు అతీతంగా మరింత బలమైన ఐక్యతా భావాన్ని ఏర్పరచడంలో సహాయపడతాయని నిర్వాహకులు తెలిపారు.

నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీనాయకులు నేనావత్ కిషన్ నాయక్.



దేవరకొండ డివిజన్ అక్టోబర్ 15 (మహాప్రభ)
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో జక్కుల జంగయ్య యాదవ్ సుజాతదంపతులతనయులు చి.సాయి వర్షిత్,విజయ్ కుమార్ల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్రనాయకులు నేనావత్ కిషన్ నాయక్ పాల్గొని, చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. పిల్లలిద్దరూ ఆయురారోగ్యాలతో, ఉన్నత ´విద్య సభ్యసించికుటుంబానికి, సమాజానికి మంచి పేరు తేలాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

దేవరకద్రలో ఘనంగా బిఆర్ఎస్ నాయకుని కుమారుడి డోలారోహన వేడుక.. హాజరైన ఆల ప్రీతి రెడ్డి

-వేడుకకు తరలివచ్చిన గులాబీ శ్రేణులు, ప్రముఖులు
-హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుమార్తె ప్రీతిరెడ్డి



దేవరకద్ర, నియోజకవర్గం అక్టోబర్ 15 మహాప్రభ
దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలోని ఆర్.వి. ఫంక్షన్ హాల్‌లో గురువారం నాడు జరిగిన వేడుక రాజకీయ, సామాజిక వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన ప్రముఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరుణ్ కుమారుడి డోలారోహన (బారసాల) వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు దేవరకద్ర నియోజకవర్గ ప్రజల ఆత్మీయ నేత, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుమార్తె ఆల ప్రీతిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. పసిక్రీడకు ఆశీస్సులు అందిస్తూ బారసాల వేడుకలో పాల్గొన్న ఆమె, నవజాత శిశువును ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గులాబీ శ్రేణులు, పార్టీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని పలువురు ప్రముఖులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా జట్టి నరసింహారెడ్డి మున్నూరు బాలరాజు, చలమారెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ రాధా కొండల్, ఉప్పరి సత్యం, స్టేషన్ గోపాల్, హన్మిరెడ్డి తదితరులు ఈ వేడుకలో మమేకమై కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. పార్టీ శ్రేణులు, బంధుమిత్రుల కోలాహలం మధ్య ఈ వేడుక అత్యంత ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.

కొత్త లింగాయి పల్లిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.



మెదక్ జిల్లా :-15,అక్టోబర్.(మహాప్రభ)
:పాపన్నపేట మండల పరిధిలోని కొత్త లింగాయి పల్లిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామానికి చెందిన కొత్తవిశాంత్ గుప్తా కూతురు అద్వేత జన్మదినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతలు
ఎండిపోతున్న పంటలు

-సింగరేణిని దెబ్బతీసి తెలంగాణను చీకట్లోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
-రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలం



దేవరకొండ అక్టోబర్ 15(మహాప్రభ)
రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు చేతికొచ్చే సమయంలో సరైన విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం కొండమల్లెపల్లి పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....రైతులకు నిరంతర విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందక రైతులు అర్ధరాత్రులు పొలాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని, విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. నెలల తరబడి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు విద్యుత్ సమస్యలతో నష్టపోయే పరిస్థితి రావడం ఆందోళనకరమన్నారు. కాలిపోయిన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతు చేసి, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వల్ల విద్యుత్ అవసరాలు మారుతున్నట్లయితే, అందుకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రవీంద్ర కుమార్ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరా, పంపిణీ వ్యవస్థను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి పరిస్థితులను సాకుగా చూపకుండా విద్యుత్ కోతలకు గల వాస్తవ కారణాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ విద్యుత్ మౌలిక సదుపాయాలను సమర్థంగా వినియోగించుకుంటూ, రాష్ట్ర అవసరాలకు తగినంత విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ విద్యుత్ వ్యవస్థకు సింగరేణి బొగ్గు సరఫరా ఎంతో కీలకమని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు వెల్లడించాలని కోరారు.సింగరేణిలో టెండర్లు, సైట్ విజిట్ సర్టిఫికెట్లు, బొగ్గు నిల్వలు, ఉత్పత్తి, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి బీఆర్ఎస్ లేవనెత్తుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. సుమారు 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయమైందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.సింగరేణి బలహీనపడితే బొగ్గు సరఫరాపై, దాని ప్రభావంతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల సింగరేణి ఆర్థిక పరిస్థితి, బొగ్గు ఉత్పత్తి, సరఫరా, నిల్వలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.సింగరేణి వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణకు సంబంధించి ఏవైనా ప్రతిపాదనలు ఉంటే ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.
తెలంగాణ విద్యుత్ అవసరాలకు బొగ్గు సరఫరా నిరంతరంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, సింగరేణి ప్రయోజనాలు, కార్మికుల హక్కులు, రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలగకుండా చూడాలని అన్నారు.సింగరేణి భవిష్యత్తుపై స్పష్టమైన విధానం ప్రకటించకుండా, విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.కరెంట్ కోతలతో పంటలు నష్టపోతున్న రైతులకు తక్షణ సహాయం అందించాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాపై జిల్లాల వారీగా వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని, థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు నిల్వలు, సరఫరా వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.విద్యుత్ కోతలకు కేవలం అధికారులను బాధ్యులుగా చూపించడం కాకుండా, ప్రభుత్వ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, నిర్వహణపై సమీక్ష నిర్వహించి లోపాలను సరిదిద్దాలని సూచించారు. రైతులకు ఎన్ని గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారో స్పష్టం చేయడంతో పాటు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం గడువుతో కూడిన కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు.సింగరేణిని పరిరక్షించడం, విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడం, రైతుల పంటలను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యతలని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించి, రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్,సర్పంచులు రమావత్ తులిసీరామ్, రమావత్ దీప్లా నాయక్,అర్వపల్లి నర్సింహ,గుండెబోయిన లింగం యాదవ్,రావుల వెంకటయ్య, రమావత్ శ్రీను,వెంకటేష్, నాని తదితరులు ఉన్నారు.

గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ



దేవరకొండ అక్టోబర్ 15(మహాప్రభ)
చందంపేట మండలం గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు “తంగెళ్ల రామకృష్ణారెడ్డి” రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రామకృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ నుంచి పోలేపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా డీసీఎం వాహనం ఢీకొనడంతో రామకృష్ణారెడ్డి గాయపడినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆసుపత్రికి చేరుకుని, ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. రామకృష్ణారెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు, వైద్యులకు సూచించారు. అనంతరం హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లో ఆయనను దగ్గరుండి ఎక్కించి, మెరుగైన చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే స్వయంగా ఆసుపత్రికి చేరుకుని పరామర్శించడం, మెరుగైన వైద్యం కోసం చొరవ తీసుకోవడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది.ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహ్మద్ రయీస్, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొలెరో - బైక్ ఢీ.. బైకర్ కు తీవ్ర గాయాలు

-క్షణాల్లో స్పందించిన 108 సిబ్బంది





గాంధారి:అక్టోబర్ 15(మహాప్రభ)
గాంధారి మండల కేంద్రంలోని భరత్ పెట్రోల్ బంక్ సమీపంలో, శ్రీకృష్ణ ధాబా వద్ద బొలెరో వాహనం – బైక్ ఢీకొని ప్రమాదం జరిగింది. బొలెరో టైర్ ఊడిపోయి ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని వడ్ల అరుణ్ (25 సం.), కామారెడ్డి నుండి పోతంగల్ కలాన్ గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అరుణ్ కుడి కాలు విరిగింది.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా, ఈఎంటీ కమలాకర్, పైలట్ ప్రకాష్ గౌడ్ అతి త్వరగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈఆర్ సిపి డాక్టర్ కాశిరెడ్డి సూచనల మేరకు క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి, హుటాహుటిన కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బందిని పలువురు అభినందించారు.

మాదిగ.ఎంప్లాయిస్ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా వస్కుల సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక.



దేవరకొండ డివిజన్ అక్టోబర్ 15 (మహాప్రభ)
నల్లగొండజిల్లా సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడిగా నియామకం.నూతన జాతీయ ఉపాధ్యక్షుడికి దేవరకొండ మాదిగ ఉద్యోగుల. అభినందనలు.మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎం ఈ ఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడిగా దేవరకొండ. పట్టణానికిచెందిన వస్కుల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం, నల్లగొండలో నిర్వహించి మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్,జిల్లా సమావేశంలో ఆయనను జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద దేవేంద్ర ప్రసాద్.తెలిపారు.దేవరకొండ పట్టణానికిచెందిన ముసుకుల సత్యనారాయణ ప్రస్తుతం విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్(ఏ డి ఈ) గా విధులు నిర్వహిస్తున్నారు. మాదిగ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం ఈ సందర్భంగా వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ.తనపై నమ్మకంతో జాతీయ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మాదిగఉద్యోగుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ ఉద్యోగ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యత నుసమర్థవంతంగా నిర్వహిస్తూ,జాతీయ నాయకత్వంతనపై ఉంచిననమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టంచేశారు.రాష్ట్రనాయకత్వానికి ప్రత్యేక,కృతజ్ఞతలు తన నియామకానికి సహకరించిన మందకృష్ణ మాదిగ,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద దేవేంద్రప్రసాద్,జాతీయ ఉపాధ్యక్షుడు మల్లెపాక వెంకన్న రాష్ట్ర అధ్యక్షుడు చేపట్టి యాదగిరి తో పాటు ఫెడరేషన్నాయకులు,సభ్యులందరి కీవస్కులసత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి సమస్యలపె ్తక్షణమేస్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు



దేవరకొండ
అక్టోబర్ 15(మహాప్రభ)
దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లతో చిత్తుచిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ అంటూ ఉత్సాహంగా బతుకమ్మ వేడుక లో పాల్గొన్నారు. మన తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతి కాగా బతుకమ్మ పండుగను అత్యుత్సాహంతో ఆనందంతో జరుపుకొనే ఆనందమైన పండుగని మహిళలు కొనియాడుతూ ఆనందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు. నర్సులు.వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

తగ్గిన బంగారం
వెండి ధరలు

-పసిడి ధరలు బిగివచ్చిన వైనం
-22 క్యారెట్ల బంగారంపై రూ.750 తగ్గింపు
-24 క్యారెట్ల బంగారంపై రూ.820 తగ్గుదల
-10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.1,35,150
-24 క్యారెట్ల పసిడి ధర రూ.1,47,440
-కిలో వెండిపై రూ.5,000 తగ్గింపు
-వెండి ధర రూ.2.40 లక్షలకు చేరిక
-తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే ధరల ధోరణి



బులియన్ మార్కెట్‌లో గురువారం బంగారం, వెండి ధరలు తగ్గాయి. పసిడి కొనుగోలు చేయాలనుకునే వారికి కొంత ఊరటనిచ్చేలా ధరలు దిగివచ్చాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 తగ్గి రూ.1,35,150కు చేరింది. అదేవిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.820 తగ్గి రూ.1,47,440 వద్దకు దిగివచ్చింది. వెండి ధర కూడా తగ్గుముఖం పట్టింది. కిలో వెండిపై రూ.5,000 తగ్గడంతో ధర రూ.2,40,000కు చేరింది. బంగారం, వెండి ధరల్లో చోటుచేసుకున్న ఈ తగ్గుదల కొనుగోలుదారులపై కొంతమేర భారం తగ్గించనుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే ధరల ధోరణి కొనసాగనుంది. అయితే నగలు కొనుగోలు చేసే సమయంలో ఆభరణాల తయారీ ఛార్జీలు, వర్తించే పన్నుల కారణంగా తుది ధరలో మార్పులు ఉండవచ్చు. కొనుగోలుకు ముందు స్థానిక నగల దుకాణాల్లో తాజా ధరలను తెలుసుకోవడం మంచిది.

త్వరలో 12% పెరగనున్న రిలయన్స్ జియో రీఛార్జ్ ప్లాన్‌లు!

-3 నుంచి 4 నెలల్లో ధరల పెంపునకు అవకాశం
-సెంట్రమ్ బ్రోకింగ్ నివేదికలో కీలక అంచనా
-వినియోగదారులపై పెరగనున్న రీఛార్జ్ భారం
-సగటు ఆదాయం పెంచుకోవడమే జియో లక్ష్యం
-ఆన్‌లైన్ గేమింగ్‌తో పెరుగుతున్న డేటా వినియోగం
-వీడియో స్ట్రీమింగ్‌తో అధికమవుతున్న ఇంటర్నెట్ వాడకం
-ఇతర టెలికాం సంస్థలూ ధరలు పెంచే యోచన
-5 నెలల్లో 12 నుంచి 15 శాతం పెంపునకు అవకాశం



రిలయన్స్ జియో వినియోగదారులకు త్వరలో రీఛార్జ్ ధరల భారం పెరిగే అవకాశం ఉంది. రాబోయే 3 నుంచి 4 నెలల్లో జియో తన టారిఫ్ ధరలను 12 శాతం వరకు పెంచవచ్చని సెంట్రమ్ బ్రోకింగ్ నివేదిక అంచనా వేసింది. అయితే, దీనిపై జియో నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ధరల పెంపు అమలైతే మొబైల్ వినియోగదారుల నెలవారీ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. వినియోగదారుల నుంచి వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవడం టెలికాం సంస్థల ప్రధాన లక్ష్యంగా మారింది. పరిశ్రమలో ఏఆర్‌పీయూ (ఒక్కో వినియోగదారుడి నుంచి వచ్చే సగటు ఆదాయం) పెంచుకునేందుకు జియో టారిఫ్‌లను సవరించవచ్చని నివేదిక పేర్కొంది. ఆన్‌లైన్ గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ వంటి సేవల వినియోగం పెరగడంతో డేటా అవసరాలు కూడా అధికమవుతున్నాయి. జియోతో పాటు ఇతర టెలికాం సంస్థలు కూడా రాబోయే ఐదు నెలల్లో రీఛార్జ్ ధరలను 12 నుంచి 15 శాతం వరకు పెంచే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. అయితే, ఇవన్నీ ప్రస్తుతం అంచనాలే. ధరల పెంపు ఎప్పటి నుంచి అమలవుతుంది, ఏయే ప్లాన్లపై ఎంతమేర ప్రభావం ఉంటుంది అనే వివరాలు అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే స్పష్టమవుతాయి.

దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్..

-1534 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్..
-ఒక్కరోజే 2 శాతంపైగా లాభం



: భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీ లాభాల్లోకి దూసుకెళ్లింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 1534 పాయింట్లు లాభపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 375 పాయింట్ల లాభాల్ని చవిచూసింది. దీంతో స్టాక్ మార్కెట్ విలువ గురువారం ఒక్కరోజే ఏకంగా 2 శాతంపైగా పెరిగింది. ఐటీ షేర్లకు మద్దతు లభించడం, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం, రూపాయి విలువ పెరగడం వంటి కారణాలు మార్కెట్‌పై సానుకూల ఫలితాన్ని చూపాయి.దీంతో స్టాక్ మార్కెట్ లాభాలబాట పట్టింది. గురువారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,534 పాయింట్లు (2.11 శాతం) లాభపడి 74,315. 61 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 375 పాయింట్లు (1.66 శాతం) లాభంతో 22,997.35 వద్ద ముగిసింది. ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్ ర్యాలీ కొనసాగింది. టెక్ మహీంద్రా అత్యధికంగా 4.61 శాతం లాభపడింది. ఆ తర్వాత ఐసీఐసీఐ బ్యాంక్ 4.17 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 4.03 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 2.94 శాతం, హెచ్‌సీఎల్ టెక్ 2.58 శాతం లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ 100.. 1.26 శాతం లాభపడగా, నిఫ్టీ 200 0.93 శాతం, నిఫ్టీ 500 0.65 శాతం లాభపడగా.. నిఫ్టీ మిడ్‌క్యాప్ 50 మాత్రం 0.24 శాతం నష్టపోయింది. అలాగే, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.36 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.31 శాతం నష్టాల్లో ముగిశాయి. మరోవైపు రూపాయి 0.2 శాతం బలపడింది. డాలర్‌తో రూపాయి మారక విలువ 94.92 వద్ద కొనసాగింది. అంతర్జాతీయంగా చమురు ధరలు ఒక డాలర్ పైగా తగ్గాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 104 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

ఈ పేస్ త్రయం చాలా డేంజర్..
టెస్టుల్లో వీరిని ఎదుర్కోలేం..!

స్వదేశంలో రెండేళ్ల తర్వాత తొలి టెస్టు ఓడిపోయింది దక్షిణాఫ్రికా . మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను విజయంతో ఆరంభించాలనుకున్న సఫారీ బృందానికి ఆస్ట్రేలియా ఊహించని షాకిచ్చింది. డర్బన్ టెస్టులో 214 పరుగుల ఓటమికి మ్యాట్ రెన్‌షా సంచలన బ్యాటింగ్, జోష్ హేజిల్‌వుడ్ బౌలింగ్ ప్రధాన కారణాలు. డర్బన్‌లో తాము గొప్పగా ఆడలేకపోయామని కెప్టెన్ తెంబా బవుమా అంగీకరించగా.. టెస్టుల్లో ఆసీస్ పేస్ త్రయాన్ని ఎదుర్కోవడం చాలా కష్టమని ఫాఫ్ డూప్లెసిస్ అన్నాడు.టెస్టు క్రికెట్‌లో మళ్లీ ఆస్ట్రేలియా జోరు మొదలైంది. ఇటీవల స్వదేశంలో బంగ్లాదేశ్ చేతిలో ఓడిన ఆసీస్.. డర్బన్ టెస్టులో భారీ విజయంతో హెచ్చరికలు పంపింది. బలమైన బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన పేస్ దళం ఆ జట్టు విజయంలో కీలకమయ్యాయి. డర్బన్‌లో దక్షిణాఫ్రికా ఓటమిని విశ్లేషించిన మాజీ కెప్టెన్ ఫాఫ్ డూప్లెసిస్.. కంగారూ టీమ్‌లోని మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, హేజిల్‌వుడ్ చాలా ప్రమాదకరమని అతడు అభిప్రాయపడ్డాడు. టెస్టుల్లో వీరిని ఎదుర్కోవడం చాలా కష్టమని అతడు క్రిక్‌ఇన్ఫో ఇంటర్వ్యూలో అన్నాడు.ఆస్ట్రేలియా బౌలర్లు బ్యాటర్లకు పరీక్ష పెడతారు. ముఖ్యంగా పేస్ త్రయంలోని స్టార్క్, కమిన్స్, హేజిల్‌వుడ్ చాలా డేంజర్. ఎందుకంటే.. ఈ ముగ్గురు వైవిధ్యమైన పేసర్లు. ఎడమచేతి వాటం పేసరైన స్టార్క్ కొత్త బంతిని అద్భుతంగా స్వింగ్ చేస్తాడు. అతడు తరచూ బ్యాటర్లను ఎల్బీగా ఔట్ చేసేందుకు ప్రయత్నిస్తాడు. బంతి పాతబడ్డాక రివర్స్ స్వింగ్‌తో స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుంటాడు మిస్టైల్ స్టార్క్. కమిన్స్ విషయానొకొస్తే కచ్చితత్వంలో కూడిన బౌలింగ్ అతడిది. స్టంప్స్‌ను టార్గెట్ చేస్తాడు. ఫిఫెన్స్‌లో బలహీనంగా ఉన్న బ్యాటర్లను వణికిస్తాడు. ముఖ్యంగా నుదిటిని తాకేలా పదునైన బౌన్సర్లు సంధిస్తాడు. పొడగరి అయిన హేజిల్‌వుడ్ అదనపు బౌన్స్ రాబట్టగలడు. అతడు కూడా కచ్చితత్వంతో బౌలింగ్ చేస్తాడు. మొత్తంగా ఈ ముగ్గుర టెస్టుల్లో ఆస్ట్రేలియా పాలిట గెలుపు గుర్రాలు. సంప్రదాయ క్రికెట్ షాట్లతోనే వీరిని కాస్త నిలువరించవచ్చు' అని డూప్లెసిస్ పేర్కొన్నాడు.



రెండు నుంచి మూడుకు
ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా డర్బన్ టెస్టులో ఘన విజయం సాధించింది. గత సీజన్ విజేత దక్షిణాఫ్రికాను అనూహ్యంగా కంగుతినిపించిన ఆసీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. నాలుగో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లతో చెలరేగిన హేజిల్‌వుడ్ కెరీర్లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. ఫలితంగా 214 పరుగుల తేడాతో ఓడిన సఫారీ టీమ్ డబ్ల్యూటీసీలో రెండో స్థానం నుంచి మూడుకు పడిపోయింది. న్యూజిలాండ్ రెండుకు ఎగబాకింది. ఈ సిరీస్‌లో కీలకమైన రెండో టెస్టు అక్టోబర్ 18, ఆదివారం నుంచి గెబెర్స్‌లోని సెయింట్ జార్జ్ పార్కులో జరుగనుంది.

స్పోర్ట్స్

శ్రీలంకకు గట్టి ఎదురుదెబ్బ

-గాయం నుంచి కోలుకోని పథుమ్ నిశాంక
-తొడ కండరాల గాయంతో సిరీస్‌కు దూరం
-అతడి స్థానంలో లహిరు ఉడారకు అవకాశం
-అక్టోబర్ 18 నుంచి ముక్కోణపు వన్డే సిరీస్
-పాక్, ఇంగ్లండ్‌తో తలపడనున్న శ్రీలంక
-నవంబర్ టెస్టు సిరీస్‌లోగా కోలుకోవాలని ఆశలు
-శ్రీలంక వన్డే జట్టులో 16 మంది ఆటగాళ్లు



ముక్కోణపు వన్డే సిరీస్ ఆరంభానికి ముందే శ్రీలంక జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఓపెనర్ పథుమ్ నిశాంక గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో టోర్నీకి దూరమయ్యాడు. అతడి స్థానంలో అన్‌క్యాప్డ్ ఆటగాడు లహిరు ఉడారను సెలెక్టర్లు ఎంపిక చేశారు. అక్టోబర్ 18 నుంచి పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానున్న ఈ సిరీస్‌లో శ్రీలంక, పాకిస్థాన్, ఇంగ్లండ్ జట్లు తలపడనున్నాయి. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్‌లో గాయపడిన నిశాంక ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న అతడికి వైద్యులు ఫిట్‌నెస్ ధ్రువపత్రం ఇవ్వలేదు. దీంతో కీలకమైన వన్డే సిరీస్‌కు అతడు అందుబాటులో లేకుండా పోయాడు. ఓపెనర్‌గా జట్టుకు శుభారంభాలు అందిస్తాడని భావించిన నిశాంక దూరం కావడం శ్రీలంకకు ఇబ్బందికరంగా మారింది. నిశాంక స్థానంలో ఎంపికైన లహిరు ఉడారకు అంతర్జాతీయ క్రికెట్‌లో పరిమిత అనుభవమే ఉంది. ఇప్పటివరకు ఐదు టెస్టులు, ఏడు టీ20లు ఆడిన అతడికి వన్డేల్లో అవకాశం దక్కడం కీలకంగా మారింది. ఈ సిరీస్‌లో అతడు ఎలా రాణిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, నవంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న పాకిస్థాన్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు నిశాంక ఎంపికయ్యాడు. అప్పటిలోగా గాయం నుంచి కోలుకుని పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడని శ్రీలంక క్రికెట్ వర్గాలు ఆశిస్తున్నాయి.

శ్రీలంక వన్డే జట్టు: కుశాల్ మెండిస్ (కెప్టెన్), అవిష్క ఫెర్నాండో, కమిందు మెండిస్, జనిత్ లియనగే, పవన్ రత్నాయకే, సహన్ అరచ్చిగే, దసున్ శనక, కమిల్ మిషార (వికెట్ కీపర్), లహిరు ఉడార, దునిత్ వెల్లలాగే, మహీష్ తీక్షణ, సచిందు కొలొంబగే, దుష్మంత చమీర, అసిత ఫెర్నాండో, మదుశనక, ఇషాన్ మలింగ.

భారత్ పర్యటనలో షాయ్ హోప్ అద్భుత ప్రదర్శన

-వన్డేలు, టీ20ల్లో వరుస శతకాలతో దూకుడు
-టీ20 సిరీస్‌లో రెండు సెంచరీలు నమోదు
-ఉప్పల్‌లోనూ భారత బౌలర్లపై విరుచుకుపాటు
-పర్యటనలో మూడోసారి మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు
-అవార్డులు విమాన ప్రయాణంలో బరువవుతాయంటూ చమత్కారం
-గువాహటిలో 104, చండీగఢ్‌లో 162 నాటౌట్
-చివరి మ్యాచ్‌లోనూ సత్తా చాటాలని పట్టుదల



భారత గడ్డపై వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ పరుగుల వరద పారిస్తున్నాడు. వన్డేల్లోనే కాకుండా టీ20ల్లోనూ సెంచరీలతో చెలరేగుతూ భారత బౌలర్లకు సవాల్ విసురుతున్నాడు. ఉప్పల్ స్టేడియంలోనూ అద్భుత శతకంతో ఆకట్టుకున్న హోప్.. ఈ పర్యటనలో మూడోసారి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు. అయితే వరుసగా అవార్డులు అందుకుంటున్న ఆనందంతో పాటు వాటిని స్వదేశానికి ఎలా తీసుకెళ్లాలనే ఆలోచన కూడా తనకు ఉందంటూ సరదాగా వ్యాఖ్యానించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు కొంత బరువుగా ఉంటాయని హోప్ చమత్కరించాడు. స్వదేశానికి తిరిగి వెళ్లే సమయంలో విమానాశ్రయంలో లగేజీ బరువును చూసుకోవాల్సి ఉంటుందని, అవార్డుల కారణంగా అదనపు బరువు సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నవ్వుతూ చెప్పాడు. మైదానంలో పరుగులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెడుతున్న హోప్.. ఇప్పుడు అవార్డుల బరువుపై చేసిన వ్యాఖ్యలతోనూ అభిమానులను అలరిస్తున్నాడు. భారత పర్యటనలో హోప్ వన్డేల్లోనూ అద్భుతంగా రాణించాడు. గువాహటిలో 104 పరుగులు, న్యూచండీగఢ్‌లో 162 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించాడు. వరుస వన్డేల్లో సెంచరీలు సాధించి వెస్టిండీస్ జట్టుకు కీలక పరుగులు అందించాడు. ఫార్మాట్ మారినా హోప్ జోరు మాత్రం తగ్గలేదు. టీ20 సిరీస్‌లో రాంచీలో 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన అతడు, హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలోనూ 102 పరుగులతో అజేయంగా నిలిచాడు. రెండు సెంచరీలతో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. చివరి మ్యాచ్‌లోనూ ఇదే దూకుడు కొనసాగించి జట్టుకు విజయాన్ని అందించాలనే పట్టుదలతో ఉన్నాడు.

లాయర్‌గా కీర్తి సురేష్..
ఆసక్తికరంగా 'సత్యవాన్ సావిత్రి' టీజర్!



నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సత్యవాన్ సావిత్రి' . ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్ తాజాగా విడుదలైంది. కామెడీ, కోర్టు డ్రామా మరియు లీగల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టీజర్‌తో భారీ అంచనాలు నెలకొన్నాయి.చిన్నప్పటి నుంచి లాయర్ కావాలనే కసితో, ఫ్యామిలీని ఎదురించి లా చదివిన 'సావిత్రి' అనే యువతి పాత్రలో కీర్తి సురేష్ నటిస్తున్నారు. తను టేకప్ చేసిన తొలి కేసులో ఆమె ఎదుర్కొనే సవాళ్లు, కోర్టులో జడ్జిలకు ఆమె చేసే అమాయకపు వాదనలు టీజర్‌లో నవ్వులు పూయిస్తున్నాయి. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ప్రముఖ దర్శకుడు, నటుడు మిస్కిన్ కాగా, సావిత్రికి ఎదురుగా కోర్టులో వాదించే పవర్‌ఫుల్ లాయర్ 'మార్కండేయన్' పాత్రలో ఆయన కనిపించనున్నారు. కీర్తి సురేష్ మరియు మిస్కిన్ మధ్య జరిగే కోర్టు రూమ్ వార్ సినిమాకే హైలైట్‌గా నిలవనుంది. ఈ చిత్రంలో కీర్తి సురేష్, మిస్కిన్‌లతో పాటు చారుకేశ్, బాల శరవణన్, శిల్పా మంజునాథ్, బాలాజీ శక్తివేల్, ఆర్. సుందర్‌రాజన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తుండగా, అరుణ్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జీ స్టూడియోస్ మరియు డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సీరియస్ కోర్టు రూమ్ డ్రామాను కూడా చక్కటి వినోదం, హ్యూమర్‌తో మిక్స్ చేసి తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20, 2026 న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

యూట్యూబ్‌లో దూసుకుపోతున్న 'హైందవ' టీజర్..
రికార్డు స్థాయిలో వ్యూస్‌తో మాస్ రెస్పాన్స్!



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా, సంయుక్త హీరోయిన్‌గా నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'హైందవ' అఫీషియల్ టీజర్ యూట్యూబ్‌లో రికార్డు స్థాయి స్పందనతో దూసుకుపోతోంది. లూధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్ విడుదలైన కేవలం 16 గంటల్లోనే 8,65,523 పైచిలుకు వ్యూస్‌ను సొంతం చేసుకుని ట్రెండింగ్‌లో నిలిచింది.రంగాపురం అనే గ్రామంలోని పురాతన ఆలయంలో పది దైవ విగ్రహాలు ఒక్కసారిగా మాయమవడం, అదే సమయంలో గ్రామంలో ఓ వ్యక్తి దారుణంగా హత్యకు గురికావడంతో ఈ కథ ప్రారంభమవుతుంది. ఈ మిస్టరీ మరియు క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌ను చేధించడానికి దేవుడి కంటే మానవత్వం, హేతువాదంపై నమ్మకం ఉండే ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ లుక్‌లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రంలో మహేష్ మంజ్రేకర్ ఆలయ పూజారిగా నటిస్తుండగా, సౌరభ్ సచ్‌దేవా, జేడీ చక్రవర్తి, శివాజీ రాజా, గెటప్ శ్రీను తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ పతాకంపై మహేష్ చందు నిర్మిస్తున్నారు. ఆధ్యాత్మికత, క్రైమ్, నమ్మకాల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మిస్టికల్ డివోషనల్ థ్రిల్లర్ చిత్రాన్ని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. టీసర్‌లో వచ్చే "జరగబోయేది చెప్పి.. అది ఎలా జరుగుతుందో కళ్లారా చూపించేవాడే దేవుడు" వంటి డైలాగ్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచేశాయి.

కథలు నచ్చక.. కాస్త విరామం..!
మృణాల్‌ఠాకూర్



తొమ్మిది నెలలుగా తాను ఒక్క చిత్రాన్ని కూడా అంగీకరించలేదని అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్ స్పష్టం చేసింది. అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో ఈ భామ కీలక పాత్రను పోషిస్తుందనే వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'గత తొమ్మిది నెలలుగా ఏ సినిమాకూ సంతకం చేయలేదు. ఆఫర్లు బాగానే వస్తున్నాయి. కానీ కథలు నా మనసుకు నచ్చడం లేదు.అందుకే సినిమాలకు విరామం తీసుకున్నా. ఒక సినిమా కోసం మూడునాలుగు నెలల సమయాన్ని వెచ్చించాల్సి వస్తున్నది. అంత సమయాన్ని కేటాయిస్తున్నామంటే కథలో ఏదో ఒక ప్రత్యేకత ఉండాలి కదా' అని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. 'రాకా' సినిమాలో మృణాల్ ఠాకూర్ నటిస్తున్నదని, ఆమె షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని ముంబై సినీ వర్గాల్లో కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకూ చిత్రబృందం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

పుట్టినరోజున సాయిదుర్గా
తేజ్ కొత్త సినిమా ప్రకటన..
'సేవ్ ది టైగర్స్' దర్శకుడితో మెగా హీరో!

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మెగా హీరో సాయిదుర్గా తేజ్ (సాయిధరమ్ తేజ్) తన తదుపరి సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న ఈ యువ హీరో, తన కెరీర్‌లో 19వ చిత్రానికి సంబంధించిన కీలక ప్రకటనతో అభిమానుల్లో ఆసక్తి పెంచారు. తన పుట్టినరోజు సందర్భంగా ఈ కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించడంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, 'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తేజ కనుమ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకున్న 'సేవ్ ది టైగర్స్' సిరీస్‌కు దర్శకత్వం వహించిన తేజ కనుమతో సాయిదుర్గా తేజ్ సినిమా చేయబోతుండటం ఆసక్తికరంగా మారింది. కుటుంబ సంబంధాలు, హాస్యం, వినోదానికి ప్రాధాన్యమిచ్చే కథలతో గుర్తింపు తెచ్చుకున్న ఈ దర్శకుడు.. ఇప్పుడు వెండితెరపై మెగా హీరోను ఎలా చూపించబోతున్నారనే చర్చ మొదలైంది. ఈ ఇద్దరి కలయికలో రూపొందనున్న సినిమా ఎలాంటి కథాంశంతో తెరకెక్కనుంది? సాయిదుర్గా తేజ్‌ను దర్శకుడు ఏ తరహా పాత్రలో చూపించనున్నారు? అనే వివరాలు ఇంకా వెల్లడికావాల్సి ఉంది. చిత్రబృందం ప్రస్తుతానికి హీరో, దర్శకుడు, నిర్మాణ సంస్థకు సంబంధించిన వివరాలను ప్రకటించగా, మిగిలిన నటీనటులు, సాంకేతిక బృందం, సినిమా కథాంశంపై మరింత సమాచారం రావాల్సి ఉంది. సాయిదుర్గా తేజ్ కెరీర్‌లో ఈ చిత్రం 19వ సినిమాగా నిలవనుంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్టును నిర్మిస్తుండటంతో సినిమాపై ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను చిత్రబృందం దశలవారీగా వెల్లడించే అవకాశం ఉంది. మరోవైపు సాయిదుర్గా తేజ్ ప్రస్తుతం 'సంబరాల ఏటిగట్టు' సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంపై కూడా అభిమానుల్లో అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కానున్నట్లు సమాచారం. ఒకవైపు ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి సారిస్తూనే, మరోవైపు కొత్త సినిమాను ప్రకటించడం ద్వారా తన తదుపరి ప్రయాణానికి ఆయన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా ప్రకటన రావడంతో అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 'సేవ్ ది టైగర్స్' దర్శకుడు తేజ కనుమతో సాయిదుర్గా తేజ్ చేయనున్న ఈ కొత్త చిత్రం ఎలాంటి వినోదాన్ని అందించనుంది? మెగా హీరోను దర్శకుడు ఏ కొత్త కోణంలో చూపించబోతున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే మరిన్ని అధికారిక వివరాలు వచ్చే వరకు వేచి చూడాలి.

రూ.2500 కోట్లకు పైగా వసూళ్లు..
ఓటీటీలోకి రాబోతున్న 'అబ్సెషన్ అన్‌కట్ వెర్షన్'



హాలీవుడ్‌తో పాటు వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన హారర్ థ్రిల్లర్ 'అబ్సెషన్' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. కర్రీ బార్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.2,500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి సినీ విశ్లేషకులను సైతం విస్మయపరిచింది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద అసాధారణ విజయాలను నమోదు చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది.ఈ చిత్రానికి సంబంధించిన 'అబ్సెషన్: ది ఒరిజినల్ అన్‌కట్ వెర్షన్' జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. అక్టోబర్ 30వ తేదీన సాయంత్రం 7 గంటల నుంచి ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా ఇంగ్లీష్‌తో పాటు హిందీ భాషల్లోనూ ఈ చిత్రం విడుదలవుతుండటంతో సినీ ప్రియులు దీన్ని వీక్షించేందుకు అమితాసక్తిగా ఎదురుచూస్తున్నారు. మైఖేల్ జాన్సన్, ఇండే నవారెట్టే ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్, థియేటర్లలోనే కాకుండా ఓటీటీలో కూడా సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతోంది.

అమ్మ కదిలి వచ్చే..



సంకల్ప్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. క్రీ.శ. 642 నాటి కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 'అమ్మ కదిలి వచ్చే' పాటకు అనుదీప్‌దేవ్ సంగీతాన్నందించారు. కల్యాణ్‌చక్రవర్తి త్రిపురనేని ఈ పాటకు సాహిత్యాన్ని సమకూర్చారు.దుర్గాదేవి ఆరాధనలోని వైభవాన్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో శూలాంభ అమ్మవారి ఉత్సవ ఊరేగింపును చూపించారు. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి...వంటి అమ్మవారి తొమ్మిది రూపాలను ఈ పాటలో వేడుకగా చూపించడం ప్రధానాకర్షణగా నిలిచింది. నాయకానాయికలు గోపీచంద్, రీతూవర్మ ఈ పాటలో అద్భుతంగా కనిపించారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: అనుదీప్‌దేవ్, దర్శకత్వం: సంకల్ప్.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com